నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి
సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
3



ములుగులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం

## నేడు బీఆర్ఎస్ ములుగు జిల్లా ఆఫీస్ ప్రారంభోత్సవం

- దసరా పండుగ వేళ ప్రారంభించనున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల్లో సువిశాల స్థలంలో నిర్మాణం
- ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు
- హాజరు కానున్న జడ్పీ చైర్‌పర్సన్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి, రెడ్‌కో చైర్మన్ సతీష్‌రెడ్డి

2

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం సోమవారం జరగనున్నది. జిల్లా కేంద్రంలోని బండారుపల్లి రోడ్డులో విశాలమైన స్థలంలో పార్టీ సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సర్వాంగ సుందరంగా భవనాన్ని నిర్మించారు. నేడు దసరా పర్వదినం సందర్భంగా ప్రారంభోత్సవానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్టీ ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉదయం 11 గంటలకు పార్టీ జిల్లా అధ్యక్షుడితోపాటు జడ్పీ చైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి, రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, రోడ్లు, భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించనున్నారు.

*- ములుగు, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)*



ములుగు రూరల్: మల్లంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# పూల వనం

### జిల్లాలో వైభవంగా సద్దుల బతుకమ్మ

- ఊరూరా ఆడబిడ్డల సంబురం
- చెరువులు, బతుకమ్మ ఘాట్లలో నిమజ్జనం
- గౌరమ్మా.. మళ్లీ రావమ్మా.. అంటూ వీడ్కోలు

సద్దుల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. ఊరూరా ఆడబిడ్డల ఆటాపాటలతో ఆదివారం పూల పండుగ వైభవంగా జరిగింది. తీరొక్క పూలతో పేర్చి 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..', 'ఒక్కేసి పువ్వేసి చందమామ..' పాటలతో వీధులు, మైదానాలు, కాలనీలు హోరెత్తగా ఆ ప్రాంతమంతా పూలవనాన్ని తలపించింది. డీజే పాటలకు అనుగుణంగా యువతులు కోలాటాలతో ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి 'గౌరమ్మా.. వెళ్లి రావమ్మా..' అంటూ వీడ్కోలు పలికారు. ఆ తర్వాత ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని సత్తుపిండిని ఒకరికొకరు పంచుకున్నారు. *- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 22*

మ ధ్య పే జీ లో





భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డీకాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

# విజయీభవ!

### నేడు విజయదశమి

- రామ్‌లీలా నిర్వహణకు ఏర్పాట్లు
- ముస్తాబైన ఆలయాలు

- మధ్య పేజీలో





జిల్లా కేంద్రంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

## పారదర్శకంగా అసెంబ్లీ ఎన్నికలు

7

- భూపాలపల్లి డీఎస్పీ రాములు
- జిల్లా కేంద్రంలో పోలీసు బలగాలతో ఫ్లాగ్‌మార్చ్